క్లుప్తంగా

అభివృద్ధి పనులకు భూమిపూజ



నిజామాబాద్ సిటీ: నగరంలోని పలు డివిజన్లలో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. మంగళవారం నగర మేయర్ నీతూకిరణ్, స్థానిక కార్పొరేటర్లతో కలిసి ఎమ్మెల్యే 20, 44, 45 డివిజన్లలో సీసీ రోడ్లు, సీసీ డ్రెయినేజీ నిర్మాణ పనులను ప్రారంభించారు. 14వ ఆర్థిక సంఘం నిధుల నుంచి ప్రతి డివిజన్‌కు రూ.10 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు న్యాలం రాజు, బైకన్ సుధ, ఆకుల హేమలత, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



నిజామాబాద్‌అర్బన్: జిల్లా ఆర్‌యూపీటీఎస్ నూతన క్యాలెండర్‌ను డీఈవో అశోక్ మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో విజయ భాస్కర్, సీతయ్య, పురానే అజయ్ కుమార్, కె గోపాల్, జి ప్రకాశ్, కె సి లింగం, ఆర్ శివకుమార్, సయ్యద్ అత్తరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

జాతరకు రావాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం



సిరికొండ: మండలంలోని పెద్దవాల్గోట్‌లో నిర్వహించే శ్రీహిల్స్ అన్నపూర్ణేశ్వరి దేవి జాతరకు రావాలని కోరుతూ గ్రామస్తులు ఎమ్మెల్యే భూపతిరెడ్డికి ఆహ్వాన పత్రికను మంగళవారం అందజేశారు. అనంతరం జాతర పోస్టర్లను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. నాయకులు నర్సారెడ్డి, రాంరెడ్డి, సురేందర్ రెడ్డి, భూమయ్య నర్సింగ్, నర్సారెడ్డి, శేఖర్ రెడ్డి, వీడీసీ చైర్మన్ గంగారెడ్డి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



సిరికొండ: మండలంలోని గడ్కోల్ గ్రామానికి చెందిన ఇద్దరికి మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే భూపతిరెడ్డి మంగళవారం అందజేశారు. డీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్కోల్ భాస్కర్‌రెడ్డి, రాంచందర్‌రెడ్డి, తలారి హేమంత్, డాక్యా, రాములు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి



బోధన్: ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని బోధన్ పట్టణ సీఐ వెంకట నారాయణ విద్యార్థులకు సూచించారు. మైనర్ బాలబాలికలు టూ వీలర్, ఫోర్‌వీలర్ వెహికిల్స్ డ్రైవింగ్ చేయడం చట్ట విరుద్ధమని అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని విజయసాయి హైస్కూల్‌లో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంవీఐ శ్రీనివాస్, ఎంఈవో నాగయ్య, హెచ్‌ఎం కృష్ణ మోహన్, మేనేజర్ ఐఆర్ చక్రవర్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలి



పెర్కిట్: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్మూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విజయానంద్‌రెడ్డి సూచించారు. ఆర్మూర్ మండలం మంథని ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు కళాశాలలో కల్పిస్తున్న సౌకర్యాలపై మంగళవారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు జి రవి, బట్టు చంద్రశేఖర్, పోతు నరేశ్, సురేశ్, కె సుభాష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



సీఎస్ఐ కాలనీలో మాట్లాడుతున్న అడిషనల్ కమిషనర్ శంకర్



చంద్రశేఖర్‌కాలనీలో వార్డు సభకు హాజరైన జనం



సిరికొండ: ముషీర్‌నగర్ సభలో పాల్గొన్న గ్రామస్తులు

అర్హులకు ప్రభుత్వ పథకాలు

- వార్డు, గ్రామసభల్లో అధికారులు
- జాబితాలో పేర్లు లేని వారు మళ్లీ దరఖాస్తులు చేసుకోవాలని సూచన



డిచ్‌పల్లి: దూస్‌గాంలో మాట్లాడుతున్న జెడ్పీ సీఈవో సాయన్న



ఎల్లమ్మగుట్టలో నిర్వహించిన వార్డు సభలో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ దిలీప్

నిజామాబాద్‌సిటీ/ డిచ్‌పల్లి/ ధర్పల్లి/ నిజామాబాద్ రూరల్/ మోపాల్: వార్డు సభల ద్వారా అర్హులకు ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఎస్ దిలీప్‌కుమార్ తెలిపారు. ప్రజాపాలనలో భాగంగా నగరంలోని 6, 7, 10, 16, 17, 20, 21, 26, 27, 29, 31, 41, 42, 49, 60 డివిజన్‌లలో వార్డు సభలు నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ ఎస్ దిలీప్‌కుమార్ వార్డు సభల్లో పాల్గొని లబ్ధిదారులతో మాట్లాడారు. సొంత స్థలం ఉండి, ఇళ్లు లేని వారిని ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎంపిక చేయనున్నట్లు కమిషనర్ పేర్కొన్నారు. కొత్త రేషన్‌కార్డు, పింఛన్ల కోసం లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకోవచ్చని దీనికి కాలపరిమితి లేదన్నారు. మున్సిపల్ కార్పొరేషన్‌లో కూడా ప్రత్యేక కౌంటర్లు ఉంటాయని, ప్రజలు ఆందోళన చెందవద్దని సూచించారు. జిల్లా కేంద్రంలో జరుగుతున్న వార్డు సభల్లో కోనేరు సాయికుమార్‌తోపాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. సిరికొండ మండలంలోని చిన్నవాల్గోట్, ముషీర్‌నగర్, మెట్టుమరితండా, పోతునూర్, వర్జిన్ తండా, గోపినాయక్ తండా, కుర్దుల్‌పేట్, జగదాంబ తండా, మైలారం గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. సభల్లో రేషన్ కార్డులు రాలేవని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో భూమి ఉన్న వారి పేర్లు వచ్చాయని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. డిచ్‌పల్లి మండలంలో ప్రారంభించిన గ్రామసభలు రసాభాసాగా కొనసాగాయి. అర్హుల పేర్లు కాకుండా అనర్హుల పేర్లు ఎలా వచ్చాయంటు పలు గ్రామాల్లో ప్రజలు అధికారులను నిలదీశారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డుల కోసం పెద్ద ఎత్తున ప్రజలు అధికారులతో వాగ్వాదానికి దిగారు. దూసం గ్రామసభలో జెడ్పీ సీఈవో సాయన్న, రాంపూర్‌లో ఆర్డీవో రాజేంద్రకుమార్ పాల్గొన్నారు. డిచ్‌పల్లి మండలంలోని ధర్మారం (బి), నడిపల్లి, దూస్ గాం, కొరట్‌పల్లి, రాంపూర్, నడిపల్లి తండ, నక్కల గుట్ట తండ, కొరట్ పల్లి తండ, నర్సింగ్ పల్లి గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. ధర్పల్లి మండలంలోని వాడీ, హోన్నాజిపేట్, దుబ్బాక, డీబీ తండా, రామడుగు, గోవింద్‌పల్లి గ్రామల్లో అధికారులు గ్రామసభ నిర్వహించారు. రామడుగులో నిర్వహించిన గ్రామసభలో ప్రజలు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ముసాయిదా జాబితా పై అభ్యంతరాలను వ్యక్తం చేస్తూ అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. నిజామాబాద్ రూరల్ మండలంలోని మల్కాపూర్ (ఏ), గుండారం, కొండూరు, శ్రీనగర్, మల్కాపూర్ (టి) గ్రామాల్లో ప్రజాపాలన గ్రామసభలు ప్రశాంతంగా జరిగాయి. శ్రీనగర్‌లో అడిషనల్ కలెక్టర్ కిరణ్‌కుమార్, డీఆర్డీవో సాయాగౌడ్ గ్రామసభను పరిశీలించారు. మోపాల్ మండలంలోని తాడేం, చిన్నపూర్, కాశ్పోల్, భైరపూర్ గ్రామాల్లో ప్రజాపాలన గ్రామసభలు కొనసాగాయి. సభలో ఇందిరమ్మ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల లబ్ధిదారుల జాబితాను చదివి వినిపించారు. పేర్లు లేని వారు ఆందోళన చెందగా, అధికారులు స్పందించి దరఖాస్తులు స్వీకరిస్తామని చెప్పారు. జాబితాలో పేర్లు లేని వారి నుంచి దరఖాస్తులు స్వీకరణకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాట్లు చేశారు. కార్యక్రమాల్లో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



మోపాల్: భైరాపూర్‌లో మాట్లాడుతున్న స్పెషల్ ఆఫీసర్ గోవింద్ రావు



ధర్పల్లి: హోన్నాజీపేటలో మాట్లాడుతున్న అధికారులు



శ్రీనగర్‌లో మాట్లాడుతున్న డీఆర్‌డీవో సాయాగౌడ్



గుండారం గ్రామ సభలో..

దరఖాస్తుల ఆహ్వానం

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని తెలంగాణ మైనారిటీ జూనియర్ కళాశాలలో ఇంటర్ ఫస్టియర్‌లో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ గ్రూపులలో ప్రవేశాలకు ప్రస్తుతం పదో తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సయ్యద్ హైదర్ పేర్కొన్నారు. ముస్లిం, క్రిస్టియన్, సిక్కు మైనారిటీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ కేటగిరి విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 8985783112, 9603888786, 9640335728 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

విద్యార్థులకు స్వెటర్ల పంపిణీ



నిజామాబాద్ రూరల్: మోపాల్ మండల కేంద్రంలోని వడ్డెర కాలనీలో 35 మంది విద్యార్థులకు స్థానిక పాఠశాల హెచ్‌ఎం బట్టు బద్రీనాథ్ స్వెటర్లను మంగళవారం పంపిణీ చేశారు. చలితీవ్రతను దృష్టిలో ఉంచుకొని అందించినట్లు హెచ్‌ఎం పేర్కొన్నారు. కార్యక్రమంలో మోపాల్ మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రమ్య పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి సన్మానం



నిజామాబాద్ రూరల్: గూపన్‌పల్లిలో ఉన్న జెడ్పీ ఉన్నతపాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న బట్టు కృష్ణారెడ్డి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యాడు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ భవన్‌లో మంగళవారం నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో కృష్ణారెడ్డిని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, ఎమ్మెల్సీ కూర రఘోత్తమరెడ్డి, మేయర్ నీతూకిరణ్, డీఈవో అశోక్ అవార్డును అందజేసి సన్మానించారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని అవార్డును అందించినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాలేయ రక్షణకు ముందు జాగ్రత్తలు అవసరం



పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

నిజామాబాద్‌నాగారం: మధుమేహ వ్యాధిగ్రస్తులు, ఉబకాయం, ఆల్కహాల్ సేవించేవారి కాలేయం అపాయంలో ఉన్నట్లు గ్రహించాలని మల్లు స్వరాజ్యం మెమోరియల్ ట్రస్ట్ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ జైనీ నెహ్రూ అన్నారు. మంగళవారం తెలంగాణ ఆల్ పెన్షనర్స్, మల్లు స్వరాజ్యం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కాలేయ వ్యాధి నిర్ధారణ పరీక్ష, మెడికల్ క్యాంపును ప్రారంభించారు. వైద్యులు కౌశిక్ పాద్దుటూరి, రాహుల్ సామల, రవీంద్రనాథ్ సూరి వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో కె రామ్మోహన్‌రావు, ఎస్ మదన్మోహన్, ఈవీఎల్ నారాయణ, ప్రసాద్ రావు, శిర్ప హనుమాన్లు, లావు వీరయ్య, రాధా కిషన్, చంద్రశేఖర్, లక్ష్మీనారాయణ, జార్జ్, శంకర్, అద్దంకి హుషాన్, బేబీ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల క్షేత్ర పర్యటన



సిరికొండ: సిరికొండ ప్రభుత్వ ఆదర్శ పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థులు మంగళవారం పంట పొలాల్లో క్షేత్ర పర్యటనకు వెళ్లారు. రైతులు పంటలు సాగు చేసే విధానాలను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. రసాయన ఎరువుల వాడకం వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు సాయివినయ్, జమున పాల్గొన్నారు.

25న మందకృష్ణ మాదిగ రాక



మాట్లాడుతున్న నాయకులు

డిచ్‌పల్లి: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఈ నెల 25న జిల్లా పర్యటనకు రానున్నట్లు ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకుడు గంధమాల నాగభూషణం పేర్కొన్నారు. జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో మాదిగలు, మాదిగ ఉపకులాల వారు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. మంగళవారం పల్లి మండలం సుద్దులం గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రాళ్ల మహిపాల్, ఉపాధ్యక్షుడిగా సీహెచ్ అబ్బయ్య, ప్రధాన కార్యదర్శిగా జి బాలకిషన్, కార్యదర్శిగా ఎం రాజు, సహ కార్యదర్శిగా రాజశేఖర్, రాజన్న, నవీన్, అశోక్ ఎన్నికయ్యారు. ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో నిర్వహించే వేలాది గొంతులు.. లక్షలాది డప్పులతో చేపట్టనున్న చలో హైదరాబాద్ సభను విజయవంతం చేయాలని కోరారు. నాయకులు సంఘం కిష్టయ్య, కొత్తపేట నర్సయ్య, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

బైపాస్ రోడ్డు బాగయ్యేదెన్నడో..?

- అధ్వానంగా మారిన రోడ్డు
- పడకల్ టు జక్రాన్‌పల్లి బైపాస్ రోడ్డు దుస్థితి
- ఇబ్బందుల్లో వాహనదారులు



పడకల్-జక్రాన్‌పల్లికి వెళ్లే బైపాస్ రోడ్డు దుస్థితి

జక్రాన్‌పల్లి: మండలంలోని పడకల్ నుంచి జక్రాన్‌పల్లికి వెళ్లే బైపాస్ రోడ్డు అధ్వానంగా మారింది. దీంతో ఈ రోడ్డు గుండా ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పడకల్, కేశ్‌పల్లి గ్రామస్తులు ఈ రోడ్డు వెంటే జక్రాన్‌పల్లి మండల కేంద్రానికి వెళ్తుంటారు. జక్రాన్‌పల్లికి వెళ్లడానికి ఆర్‌అండ్‌బీ రోడ్డు నుంచి కాకుండా బైపాస్ గుండా వెళ్తే వాహనదారులకు మూడు కిలో మీటర్ల దూరం తగ్గుతుంది. దీంతో ఈ రోడ్డు నుంచే ఎక్కువ మంది ప్రయాణిస్తుంటారు. జక్రాన్‌పల్లిలో తహసీల్, ఎంపీడీవో, ఐకేపీ, మండల విద్యా వనరుల కేంద్రం, ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పోలీస్‌స్టేషన్‌కు వివిధ పనుల నిమిత్తం ప్రతినిత్యం ప్రజలు వెళ్తుంటారు.

మండలానికి వెళ్లే ప్రజలు ఎక్కువగా బైపాస్ రోడ్డునే ఆశ్రయిస్తారు. అయితే ఈ రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి నీరు నిలవడంతో ప్రయాణం నరకప్రాయంగా మారుతోంది. అంతేకాక ఈ రోడ్డు వెంట వెళ్లే ద్విచక్ర వాహనదారులు గుంతల్లో దిగబడిపోతున్నారు.

ఈ రోడ్డును బాగు చేయాలని అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఇరు గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి బైపాస్ రోడ్డును బాగు చేయాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ప్రయాణించ లేకపోతున్నాం



తమ గ్రామం నుంచి మండల కేంద్రానికి వెళ్లేందుకు దూరం తగ్గుతుందనే ఉద్దేశంతో బైపాస్ రోడ్డు వెంట వెళ్తుంటాం. కానీ రోడ్డుపై గుంతల్లో నీరు నిలవడంతో బురదగా మారి నడవడానికి, వాహనాలపై వెళ్లేవారికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అధికారులు రోడ్డును బాగు చేయాలి. – నరేశ్, పడకల్

అధికారులు స్పందించాలి



పడకల్ నుంచి జక్రాన్‌పల్లి మండలానికి వెళ్లడానికి ఇదే సరైన మార్గం. కానీ ఈ బై పాస్ రోడ్డును బాగు చేయాలని అధికారులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదు. నిత్యం ఎంతో మంది ప్రయాణించే ఈ రోడ్డును ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇకనైనా బాగు చేయాలి.– కూర శ్రీధర్, పడకల్

రోడ్డును బాగు చేయాలి



బైపాస్ రోడ్డును తారు రోడ్డుగా మార్చాలని గత కొన్నేళ్లుగా గ్రామ ప్రజలు ఎదురుచూస్తున్నారు. కానీ రోడ్డు దుస్థితి అలాగే ఉండిపోయింది. దీంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజాప్రతినిధులు చొరవ చూపి బైపాస్ రోడ్డును తారు రోడ్డుగా మార్చేలా కృషి చేయాలి. – కోటేశ్వర్, పడకల్

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	81,000	వెండి(కిలో)	95,500
22 క్యారెట్స్	74,740		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్సిడ్	200
	(కిలోకు)	లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	6	10	గాజరుగడ్డ	40	60
బెండకాయ	35	70	పచ్చిమిర్చి	50	80
బీరకాయ	50	90	దోసకాయ	30	50
దొండకాయ	30	50	ఆలుగడ్డ	20	40
బీర్నీసుకాయ	40	60	గోబిగడ్డ	10	20
కాకరకాయ	30	50	గోబిపువ్వు	20	40
వంకాయ	30	50	బీట్‌రూట్	30	50
పాలకూర	15	30	కరివేపాకు	60	100
మెంతికూర	20	40	చామగడ్డ	40	80
కొత్తిమీర	10	20	గోరుచిక్కుడు	40	80
పుదీనా	40	80	చిక్కుడుకాయ	40	80
క్యాప్సికం	40	60			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	సంక్రాంతికి వస్తున్నాం(తెలుగు)-11.00, 1.45,4.30,7.25, 10.20
స్క్రీన్-2	గేమ్‌ఛేంజర్ -1.10,7.35 10.35 డాకు మహారాజు(తెలుగు)-4.30
స్క్రీన్-3	డాకుమహారాజు(తెలుగు)-11.00, 7.35,10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)- 10.10, 1.10, 4.10, 7.10, 10.10
స్క్రీన్-2	డాకు మహారాజు (తెలుగు)- 10.20, 1.25, 7.35, 10.40 ఎమర్జెన్సీ(హిందీ)-4.30
స్క్రీన్-3	గేమ్ ఛేంజర్(తెలుగు)- 12.00, 3.20, 6.40 ఎమర్జెన్సీ(హిందీ)-10.00
స్క్రీన్ -4	ఎమర్జెన్సీ(హిందీ)-12.00 ఆజాద్(హిందీ)-3.05, 10.15 పుష్ప-02(తెలుగు)-6.10
లలితామహల్	గేమ్ ఛేంజర్(తెలుగు)
దేవి	డాకు మహారాజు(తెలుగు)
నటరాజ్	సంక్రాంతికి వస్తున్నాం(తెలుగు)
విజయ్	సంక్రాంతికి వస్తున్నాం (తెలుగు)

ఘనంగా వివేకానంద జయంతి



విజేతలతో నిర్వాహకులు

నిజామాబాద్ రూరల్: నగరంలోని శివాజీనగర్‌లో ఉన్న రామకృష్ణ విద్యాలయంలో వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. పాఠశాల నిర్వాహకులు ఎస్ఎస్ చారి స్వామి వివేకానంద గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు శ్రద్ధతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు. అనంతరం నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డీఎస్పీ మస్తాన్ అలీ, యోగ రామచంద్ర, కరస్పాండెంట్ శశిరేఖ, శ్రీనివాస్, మధు, మాధురి పాల్గొన్నారు.

క్రీడాకారులకు సన్మానం



సిరికొండ: మండల కేంద్రంలోని సత్యశోధక్ పాఠశాలకు చెందిన బేస్‌బాల్ క్రీడాకారులను ఎమ్మెల్యే భూపతిరెడ్డి సన్మానించారు. ఇటీవల జరిగిన మేజర్ లీగ్ బేస్‌బాల్ హైదరాబాద్ రీజియన్ పోటీల్లో విజేతగా నిలిచి బెంగళూరులో నిర్వహించిన జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్నారు. విద్యార్థులకు శాలువాలు కప్పి జ్ఞాపికలు అందజేసి అభినందించారు. ప్రిన్సిపాల్ నర్సయ్య, జట్టు కోచ్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.